بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 22.12.2023 (Telugu)**

# ఉహద్ యుద్ధ సందర్భమున సంభవించిన సంఘటనల ప్రస్తావన
# పాలస్తీనా అమాయకుల కొరకు మరల దుఆల పిలుపు

**హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 22.12.2023 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

أَشْهَدُ أَنْ لَّآ إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ۔ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ○ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ○ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ○ الرَّحْمٰنِ الرَّحِيْمِ○ مٰلِكِ يَوْمِ الدِّيْنِ○ إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ○ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ○ صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ○

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠానానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రవచించిరి. ప్రస్తుతం ఖుత్బాలలో ఉహద్ యుద్ధ ప్రస్తావన చేయబడుతుంది. సామూహిక యుద్ధంలో ముస్లింలు అవిశ్వాసులకు చాలా నష్టం కలిగించినందున వారు పారిపోక తప్పలేదని ఇంతకుముందు ప్రస్తావించబడెను. కాని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గట్టిగా ఆదేశించినను పర్వత మార్గం వద్ద రక్షణకు నియమించిన అధికులు ఆ పర్వత మార్గంను విడిచిపెట్టిరి. తద్వారా శత్రువులు అటు వైపు నుండి దాడి చేసి ముస్లింలకు తీవ్ర నష్టం కలిగించారు.

దీని వివరాలు ఇట్లు గలవు. అన్యారాధకుల పతాకం పట్టుకున్న వారు ఒక్కొక్కరిగా హతమైన తర్వాత వారు పారిపోవడం మొదలు పెట్టిరి. అవిశ్వాసులను పారిపోతుండగా చూసిన ముస్లింలు వారిని వెంబడించడం, శత్రువుల ధనంను సమకూర్చడంలో నిమగ్నమైరి. అదే సమయంలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పర్వత మార్గంలో నయమించి, ఎట్టి పరిస్థితిలో ఇక్కడి నుండి కదల కూడదని ఆదేశించబడిన విల్లుకారుల బృందం శత్రువుల ధనంను సమకూర్చడానికి తమ స్థానంను విడిచి పారిపోయిరని అంటుంటారు. పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా నియమించబడిన అమీర్ హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ (రజి) వారిని నివారించినను వారు ఆగలేదు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ (రజి) దగ్గర పది కంటే తక్కువ మంది తమ స్థానంలో నిలిచి ఉండిరి.

పర్వత మార్గంను విడిచి పెట్టిన అనుచరులు (రజి) శత్రువుల ధనంను సమకూర్చడానికి తొందర పడిరని అధిక చరిత్రకారులు, చరిత్ర, హదీస్ పుస్తకాలలో వ్రాసి ఉంది. ఇదే విధంగా ఆలె ఇమ్రాన్‌లోని సూక్తి 153 వివరణలో కూడ విశ్లేషకులు శత్రువుల ధనాన్ని వశపర్చుకోవడానికి అనుచరులు తొందరపడిరని వ్రాశారు. కాని ప్రాపంచిక ఆశతో పర్వత మార్గంను వీడిరని అనుచరుల గురించి మాట్లాడుట సమంజసం కాదని అనిపిస్తుంది. వారు శత్రువుల సమాగ్రిని దోచుకొనుటకు తొందరపడిరని భావించుట వారి స్థాయికి తగదు. ఎందుకనగా వారు తమ భార్యా, పిల్లలను, తమ ధనంనే కాక తుదకు తమ ప్రాణంను కూడ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు సమర్పించిరి. విజయం లభించిన స్థితిలో శత్రువుల ధనం లభించుట ఒక సాధారణ విషయం. కాని అనుచరుల అంతిమ లక్ష్యం, ఉద్దేశం శత్రువుల

సమాగ్రి కానేకాదు. అవిశ్వాసులపై స్పష్టమైన విజయం లభించినట్లు, ఇప్పుడు అవిశ్వాసులు పారి పోతున్నారని పర్వత మార్గంలో నున్న అనుచరులు (రజి) చూసినప్పుడు ఆయా అనుచరులు (రజి) కూడ యుద్ధ విజయ ఆనందంలో పాల్గొనుటకు చింతిస్తు ఆందోళనకు గురైరి. మా సోదరులు నేరుగా యుద్ధంలో పాల్గొంటున్నారు. కాని మేమిక్కడ పర్వత మార్గంలో నిలబడి ఉన్నామని భావిస్తు చివరి క్షణాలలో సరే ఆచరణాత్మకంగా యుద్ధంలో పాల్గొనాలని విజయ ఆనందంను జరుపుకొనుటకు పర్వత మార్గంను వీడి రణ రంగంలో చేరిరి.

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) కూడ ఆలె ఇమ్రాన్ సూక్తి 153 విశ్లేషణలో ఈ అంశం గురించి విశ్లేషణ సూచనలో వ్రాశారు. కాని అదింకా ముద్రించబడలేదు. అందులో ఇట్లు వ్రాసిరి. పర్వత మార్గంలో నయమించబడిన అనుచరులు (రజి) మేము నేరుగా యుద్ధంలో పాల్గొనలేదని మేము కూడ ఈ యుద్ధంలో పాల్గొనాలని ఆశించిరి. వాస్తవానికి వారికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విధేయత వహించాలనే ఆదేశముండెను. అల్లాహ్ తఆలా ఇట్లు సూచించెను. మీ నాయకుడు, అతని సహచరుడు పరలోకంను కోరుతుండెను. వారి దృష్టిలో ఫలితం మరియు శుభం ఉండెను. దీని ఫలితం మంచిగుండదని వారికి తెలిసి ఉండెను. దీనికి విరుద్ధంగా మీరు ఇహలోకంను దృష్టిలో ఉంచుకొనిరి. ఈ భావం అనుచరుల (రజి) పనులు, త్యాగాల దృష్ట్యా వారి స్థాయికి తగ్గట్టుగా ఉన్నాయి.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె (రహ్మ) ఇట్లనిరి. ఇక్కడ ఇహలోకం అనగా దోచుకోవడం, శత్రువుల సామాగ్రి అని భావిస్తారో అది సమంజసం కాదు. వారు తాత్కాలిక విజయం గురించి ఆలోచిస్తున్నారు. ఇహలోకం అనగా వారు త్వరగా సంభవించిన విషయం (విజయం) ను చూసుకున్నారు. కాని అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ (రజి) పరలోకం గురించి భావిస్తుండిరి. అనగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరణలో లభించే అన్నిటికంటే పెద్ద విజయం.

మొత్తమ్మీద పర్వత మార్గం ఖాళీ అయ్యెను. అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ (రజి) తమతో ఉన్న కొద్ది మంది సహచరులతో అక్కడ మిగిలి పోయిరి. పారిపోతున్న తివాశ్వాసుల సైన్యంలోని ఖాలిద్ బిన్ వలీద్ అప్పటికింకా విశ్వాసం ప్రకటించలేదు. వారు వెనక్కి తిరిగి పర్వత మార్గంను చూడగా అది ఖాళీ ఉండెను. కనుక ఇక్రమ అబిన్ అబూజహల్‌ను వెంట పెట్టుకొని అశ్వరోహణుల బృందంతో కలిసి ఈ పర్వత మార్గం నుండి వచ్చి దాడి చేసిరి. అవిశ్వాసుల ఈ దాడి ఎంత తీవ్రంగా, గట్టిగా ఉండెననగా ఒకే దాడిలో పర్వత మార్గంలో నున్న అనుచరులు అమరులైరి. ఈ దాడి గురించి తెలియక ముస్లింలు రణ రంగంలో శత్రువుల ధనంను సమకూర్చుతు, అవిశ్వాసులను ఖైదీలుగా బంధించుటలో నిమగ్నమై ఉండిరి. కనుక వారు నిలదొక్కుకోలేక పోయిరి. ఈ అకస్మాత్తుగా జరిగిన దాడి వలన ముస్లింలు చెల్లా చెదురైరి. క్షణంలోనే యుద్ధం అవిశ్వాసుల పక్షంన మారెను. పారిపోతున్న అవిశ్వాసులు కూడ ఈ సరికొత్త పరిస్థితిని చూసి తిరిగి వెనక్కి వచ్చిరి. ఇలా ముందటి నుండి వెనుక నుండి ముస్లింలు చుట్టు ముట్టబడిరి. ముస్లింల వరుసలు స్థిరంగా లేకుండా పోయెను. వారు శత్రువుల ధనాన్ని తమ చేతుల నుండి పడేసిరి. ఇదే యుద్ధంలో హజ్రత్ హంజ (రజి) కూడ అమరులైరి. వారు రెండు ఖడ్గములతో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందట యుద్ధం చేస్తుండిరి. వారెంతో ధైర్యంతో ఒక్కో సారి

ముందుకు వెళ్లే వారు మరొక్కసారి వెనక్కి జరిగేవారు. ఇంతలోనే వారు కాలు జారి క్రింద పడిరి. అప్పుడే ఎబిసీనియా బానిస బర్ఛీతో దాడి చేసి వారిని హతమార్చెను.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) ఇట్లు వ్రాసిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు హజ్రత్ హంజ (రజి) అమరత్వం గురించి వార్త అందగా వారికి చాలా బాధ కలిగెను. కథనములో ఇట్లు గలదు. తాయిఫ్ యుద్ధం తర్వాత హజ్రత్ హంజ (రజి) హంతకుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సమక్షమున రాగా వారు స.అ.స. అతణ్ణి క్షమించిరి. కాని హజ్రత్ హంజ (రజి) ప్రేమను గౌరవిస్తు అతనితో ఇట్లనిరి. ఆ బానిస నా ముందుకు రాకుంటే బాగుంటుంది. అప్పుడు ఆ బానిస తన మనసులో ఇట్లు ప్రజ్ఞప్తి చేసెను. ఏ చేతితో నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చిన్నాన్నను హత్య చేశానో అదే చేతితో ఇస్లాం ఏదో ఒక పెద్ద శత్రువుణ్ణి హత్య చేయనంత వరకు నిశ్చింతగా కూర్చొను. కావున హజ్రత్ అబూబక్ర్ (రజి) ఖిలాఫత్ కాలంలో అతడు యమామ యుద్ధంలో ప్రవక్తుత్వ అసత్య దావాదారుడు ముసైలమా కజ్జాబ్‌ను హత్య చేసి తమ ప్రతిజ్ఞనను పూర్తి చేసెను.

హజ్రత్ హంజ భౌతిక కాయంను అగౌరవపరుస్తు వారి (రజి) శవం ముస్ల చేయబడెను. (ముక్కు, చెవులు కోసివేయబడెను.) ఈ బాధాకర దృశ్యాలను చూసి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు తీవ్ర బాధ కలిగెను. హజ్రత్ హంజ సోదరి హజ్రత్ సఫ్యా (రజి) ఒక దృఢమైన మహిళగా ఉండిరి. యుద్ధం ముగిసిన తర్వాత వారెంతో వేగంగా రణరంగం వైపు వెళ్తుండిరి. ముస్ల చేయబడిన ముస్లిం శవాలను చూడడానికి కొంత దూరంలనే ఉండిరి. ఒక మహిళ ఈ బాధాకర దృశ్యాలను చూడడంను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇష్ట పడలేదు. కావున ఆమెను నిలువరించాలని వారు స.అ.స. ఆదేశించిరి. హజ్రత్ సఫ్యా (రజి)ను ఆపడానికి ప్రయత్నించిరి. కాని వారిని ఆపలేక పోయిరి. ఆయా శవాలను చూడకూడదని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించారని వారికి తెలుపగా వారు ఆగిపోయిరి. తన దగ్గరి నుండి రెండు వస్త్రములనిచ్చి ఇట్లనిరి. హంజ్రత్ హంజ అమరులైన విషయం నాకు తెలిసినందున నేను వారి (రజి) కొరకు తెచ్చాను. హజ్రత్ సఫ్యా (రజి) తన సోదరుడైన హజ్రత్ హంజ (రజి) శవాన్ని చూడాలనే కోరికను తెలిపిరి. వారి (రజి) ఈ కోరికను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు విన్నవించబడగా పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతించిరి. హజ్రత్ సఫ్యా (రజి) ముస్ల చేయబడిన తన సోదరుని శవం చూడగా భావోద్వేగానికి లోనై వారి కండ్లతో కన్నీరు ప్రవహించెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. యుద్ధ వివరాలు తరువాత ప్రస్తావించబడును. ఇన్‌షాఅల్లాహ్.

ఇంకా ఇట్లనిరి. పాలస్తీనీయుల కొరకు దుఆలు చేయండని నేను చెప్తుంటాను. దుఆలు చేయండి. హింసకు వ్యతిరేకంగా నిజమైన రీతిలో చర్యలు తీసుకొనుటకు అల్లాహ్ తఆలా ప్రపంచాన్ని అనుగ్రహించు గాక! స్వరం కొంత మేరకు పెరుగుతున్నది. దౌర్జన్యం జరుగుతుందని మాటలు కూడ మాట్లాడుతున్నారు. కాని ఇజ్రాయిల్ ప్రభుత్వంతో భయపడుతున్నారని అనిపిస్తుంది. లేదా సహజంగా ఈ పశ్చిమ దేశాలు ముస్లింలకు వ్యతిరేకంగా ఉన్న ద్వేషం వలన ముస్లింలపై దౌర్జన్యం జరగాలని, అది అంతం కాకూడదని లేదా తగిన రీతిలో కృషి జరగకూడదని ఆశిస్తున్నారు కావచ్చును. అమాయక పిల్లలపై, పీడిత స్త్రీలతపై,

వృద్ధులపై దౌర్జన్యం జరుగుతుందని వీరు చూడరు. ఏదిఏమైనప్పటికి మనం వీరిని ఎక్కువగా నమ్మలేం. కనుక చేయవలసిన కృషి చేయవలెను, వారికి నచ్చచెప్పవలెను, దుఆలు కూడ చేయవలెను. తమ స్వరంను పెంచుటకు అల్లాహ్ తఆలా ముస్లిం దేశాలను అనుగ్రహించుగాక! వాస్తవానికి ఒక్కరే ఈ క్రూరత్వంనకు వ్యతిరేకంగా పిలుపునివ్వగలరు, దీనిని అంతం చేయుటకు ప్రయత్నించగలరు.

అనంతరం హుజూరె అన్వర్ ఇద్దరు మృతుల గురించి ప్రస్తావించి వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించిరి.

(1) గౌ॥ షేఖ్ అహ్మద్ హుసేన్ అబూసర్దాన గారు. వీరు గాజాలో నివసించేవారు. గత కొద్ది రోజుల క్రితం గాజాలో ఇజ్రాయిలీ బాంబుల దాడిలో మన ఈ అహ్మదీ సత్యమూర్తులు అమరులైరి. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. మృతులు గాజా ప్రస్తుత యుద్ధంలో అమరులైన మొదటి అహ్మదీ. మృతుని వయసు సుమారు 94 సం॥లుండెను. మృతులు అల్ అజ్హర్ విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించిన విద్యావంతులు. 1970 సం॥లో మృతులు దవై మహిమతో బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో చేరిరి. మృతులు అందరి మన్ననలు పొందినవారు, ఖిలాఫత్ అభిమాని, పవిత్ర ఖుర్ఆన్‌ను ప్రేమించే వినమ్రులైన అహ్మదీ. వారికి సంతానం లేకుండెను. వారితో ఉన్న వారి రెండవ భార్య సైతం ఈ దాడిలో గాయపడిరి. అల్లాహ్ తఆలా వారి స్థాయి అంతస్తులను పెంచుగాక! వారి భార్యకు స్వస్థత ప్రసాదించుగాక! వారి దుఆలను అల్లాహ్ తఆలా పాలస్తీనీయుల పక్షంన కూడ పూర్తి చేయుగాక! అక్కడ కూడ శాంతి ఏర్పడుగాక! హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంను విశ్వసించుటకు వారిని అనుగ్రహించుగాక!

(2) గౌ॥ ఉస్మాన్ అహ్మద్ గాకోరియా గారు ఆఫ్ కీన్యా. మృతులు గత కొద్ది రోజుల క్రితం మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. మృతుని జమాఅత్ సేవల కాలం చాలా సుదీర్ఘమైనది. అనేక దశాబ్దాలలో వ్యాపించి ఉన్నది. జమాఅత్ అనేక పుస్తకాల అనువాదం సవాహీలి భాషలో చేశారు. మృతులు మంచి సద్గుణాలు గలవారు, నియమ నిబంధానాలను పాటించేవారు, తహజ్జుద్ నమాజ్ సలుపేవారు, చందాలను క్రమం తప్పకుండా చెల్లించేవారు, ముబల్లిఘీన్లకు గౌరవించేవారు, అతిథి మర్యాదలు చేసేవారు, మంచి మనస్కులుగా ఉండిరి. మృతుని పిల్లలందరు ఏదో ఒక రకంగా జమాఅత్ సేవలు చేస్తున్నారు. మృతుల క్షమాపణ, స్థాయి అంతస్తుల పెరుగుదలకు హుజూరె అన్వర్ దుఆ చేసిరి.

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ اَعْمَالِنَا۔ مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Telugu Desk)*